# 'సంసద్ యాత్ర' ఎప్పుడు, ఎవరు ప్రారంభించారు?




గ్రూప్స్ ప్రత్యేకం
ఉద్యమ చరిత్ర

## సెప్టెంబర్ 13 తరువాయి

**9. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ తొలి చైర్మన్ – పేర్వారం రాములు
2. భారత స్కౌట్ అండ్ గైడ్స్ తెలంగాణ తొలి రాష్ట్ర చీఫ్ కమిషనర్ – కల్వకుంట్ల కవిత

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : సి**
**వివరణ :**
- తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి – రసమయి బాలకిషన్
- కనీస వేతన సలహా మండలి చైర్మన్ – మంద సదానంద గౌడ్
- తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ తొలి చైర్మన్ – పేర్వారం రాములు
- భారత స్కౌట్ అండ్ గైడ్స్ తెలంగాణ తొలి రాష్ట్ర చీఫ్ కమిషనర్ – కల్వకుంట్ల కవిత

**10. కింది వాటిని జతపరచండి**

| | |
|---|---|
| ఎ. తొలి శాసనసభ ప్రతిపక్ష నేత | 1. కే జానారెడ్డి |
| బి. తొలి శాసనమండలి చైర్మన్ | 2. ఎన్ విద్యాసాగర్ |
| సి. తొలి శాసనమండలి డిప్యూటీ చైర్మన్ | 3. స్వామిగౌడ్ |
| డి. తొలి శాసనమండలి ప్రతిపక్షనేత | 4. డీ శ్రీనివాస్ |

ఎ) ఎ–1, బి–2, సి–3, డి–4 బి) ఎ–4, బి–2, సి–3, డి–1
సి) ఎ–3, బి–2, సి–1, డి–4 డి) ఎ–1, బి–3, సి–2, డి–4

**జవాబు : డి**
**వివరణ :**
- తొలి శాసనసభ ప్రతిపక్ష నేత : కే జానారెడ్డి
- తొలి శాసనమండలి చైర్మన్ : స్వామిగౌడ్
- తొలి శాసనమండలి డిప్యూటీ చైర్మన్ : ఎన్ విద్యాసాగర్
- తొలి శాసనమండలి ప్రతిపక్షనేత : డీ శ్రీనివాస్

**11. తెలంగాణ రాష్ట్ర ప్రథములను జతపరచండి.**

| | |
|---|---|
| ఎ. తొలి గవర్నర్ | 1. ఇ.ఎస్.ఎల్ నరసింహన్ |
| బి. తొలి ముఖ్యమంత్రి | 2. కే చంద్రశేఖర్ రావు |
| సి. తొలి శాసనసభ స్పీకర్ | 3. సిరికొండ మధుసూదనాచారి |
| డి. తొలి శాసనసభ డిప్యూటీ స్పీకర్ | 4. పద్మాదేవేందర్ రెడ్డి |

ఎ) ఎ–1, బి–2, సి–3, డి–4 బి) ఎ–4, బి–2, సి–3, డి–1
సి) ఎ–3, బి–2, సి–1, డి–4 డి) ఎ–1, బి–3, సి–2, డి–4

**జవాబు : ఎ**
**వివరణ :**
తొలి గవర్నర్ – ఇ.ఎస్.ఎల్ నరసింహన్
తొలి ముఖ్యమంత్రి – కే చంద్రశేఖర్ రావు
తొలి శాసనసభ స్పీకర్ – సిరికొండ మధుసూదనాచారి
తొలి శాసనసభ డిప్యూటీ స్పీకర్ – పద్మాదేవేందర్ రెడ్డి

**12. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. కేసీఆర్, బీఎస్ రాములు సూచనల ప్రకారం ప్రొ. గంగాధర్ రూపుదిద్దిన తెలంగాణ తల్లి కిరీటం
2. తెలంగాణ తల్లి చేతిలోని మొక్కజొన్న 50 శాతం తెలంగాణ ప్రాంత మెట్ట పంటలకు సంకేతం

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : సి**
**వివరణ –**
తెలంగాణ తల్లి రూపంలోని ప్రత్యేకతలు
- కేసీఆర్, బీఎస్ రాములు సూచనల ప్రకారం ప్రొ. గంగాధర్ రూపుదిద్దిన తెలంగాణ తల్లి కిరీటంలో, వడ్డాణంలో కోహినూర్, జాకబ్ వజ్రాలు ప్రపంచంలోని నాలుగు గొప్ప వజ్రాల్లో ఈ రెండు వజ్రాలున్నాయి.
- తెలంగాణ తల్లి ధరించిన పట్టుచీరె గద్వాల, పోచంపల్లి చీరలు గుర్తుకువస్తాయి.
- తెలంగాణ తల్లి ఒక చేతిలోని మొక్కజొన్న 50 శాతం తెలంగాణ ప్రాంత మెట్ట పంటలకు సంకేతం, బతుకమ్మ తెలంగాణకే సొంతమైన ప్రపంచంలోని అతి గొప్పదైన మహిళా పండుగ.
- తెలంగాణ తల్లి కాలి మెట్టెలు ముత్తైదువకు చిహ్నంగా నిండైన రూపానికి సూచన. వెండి మెట్టెలు కరీంనగర్ ఆభరణాలకు గుర్తు.

**13. శ్రీకృష్ణ కమిటీ పేర్కొన్న ప్రతిపాదనల గురించి కింది వాక్యాలను పరిశీలించండి.**
1. హైదరాబాద్ కేంద్ర పాలిత ప్రాంతం చేయడం
2. రాయల తెలంగాణ ఏర్పాటు చేయడం
3. హైదరాబాదును కేంద్రపాలిత ప్రాంతంగా, ఉమ్మడి రాజధానిగా చేయడం
4. తెలంగాణకు రాజ్యాంగబద్ధ రక్షణలు కల్పిస్తూ రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచడం

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1, 2 సరైనవి బి) 2, 4 సరైనవి
సి) 3 సరైనది డి) పైవన్నీ సరైనవే

**జవాబు : డి**
**వివరణ – శ్రీకృష్ణ కమిటీ పేర్కొన్న 6 ప్రతిపాదనలు**
1. **యథాతథ స్థితి కొనసాగింపు :** ఎప్పటివలె దీన్ని రాజకీయ/శాంతిభద్రతల సమస్యగానే పరిగణిస్తూ రాష్ట్రానికే వదిలెయ్యడం వల్ల ప్రయోజనం శూన్యం. తక్షణం కచ్చితమైన చర్యలేవి లేకపోతే తెలంగాణ ప్రజలు మానసికంగా సంతృప్తి చెందే అవకాశం లేదు.
2. **హైదరాబాద్ కేంద్ర పాలిత ప్రాంతం చేయడం :** రాష్ట్రాన్ని సీమాంధ్ర, తెలంగాణగా విడగొట్టి, హైదరాబాద్ కేంద్రపాలిత ప్రాంతం చేయడం ఒక మార్గం. రెండు రాష్ట్రాలూ వేర్వేరు రాజధానులను అభివృద్ధి చేసుకోవడం తమ ఆర్థిక ప్రయోజనాలకు నష్టం ఉండదు. కాబట్టి ఇది సీమాంధ్ర ప్రజలకు కొంత ఆమోదయోగ్యం కావచ్చు గానీ తెలంగాణలో తీవ్ర నిరసనలు చెలరేగుతాయి. తెలంగాణ వారికి ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తృప్తే ఉండదు. కాబట్టి ఆచరణలో ఇది అసాధ్యం.
3. **రాయల తెలంగాణ ఏర్పాటు చేయడం :** ప్రస్తుత రాష్ట్రాన్ని రాయల తెలంగాణ, కోస్తాంధ్రలుగా విభజించడం, హైదరాబాద్‌ను రాయల తెలంగాణలో అంతర్భాగంగా ఉంచడం ఒక మార్గం. కొన్ని రాయలసీమ వర్గాలు, ఎంఐఎం పార్టీ ముస్లిం జనాభా ప్రాబల్య దృష్టితో ఈ ప్రతిపాదనలు తెచ్చాయి. దీన్ని తెలంగాణ వాదులు ఒప్పుకోరు. ఇది మతఛాందస శక్తులకు ఊతమివ్వచ్చు. అంతిమంగా ఇది ఎవరికీ ఆమోదయోగ్యం కాకపోవచ్చు.
4. **హైదరాబాద్ కేంద్రపాలిత ప్రాంతంగా, ఉమ్మడి రాజధానిగా చేయడం :** సీమాంధ్ర తెలంగాణను వేరు చేయడం, హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా, ఉమ్మడి రాజధానిగా చేయడం ఒక మార్గం, హైదరాబాద్ ఉమ్మడి రాజధాని అంటే తెలంగాణ వాదులు ససేమిరా ఒప్పుకోరు. రాష్ట్రంలో కొంత భాగాన్ని కేంద్ర పాలన కిందకు తేవడంపై మూడు ప్రాంతాల నుంచి వ్యతిరేకత రావచ్చు
5. **తెలంగాణకు హైదరాబాద్, సీమాంధ్రకు మరో నూతన రాజధాని :** సీమాంధ్ర, తెలంగాణగా విభజించడం, తెలంగాణకు హైదరాబాద్‌ను, సీమాంధ్రకు మరో నూతన రాజధాని ఏర్పాటు చేయడం ఒక మార్గం. సీమాంధ్రకు నూతన రాజధాని ఏర్పాటు అయ్యేంతవరకు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉంటుంది. దీంతో తెలంగాణ ప్రజల పూర్తి ఆకాంక్ష నెరవేరుతుంది గానీ హైదరాబాద్, జలవనరుల విషయమై సీమాంధ్రలో అల్లర్లు రేగవచ్చు. రాయలసీమలోనూ, దేశమంతా కూడా వేర్పాటు డిమాండ్లు రావొచ్చు. కాబట్టి దీనికి ద్వితీయ ప్రాధాన్యం, అనివార్యమైతేనే అందరికీ ఆమోదయోగ్యమైతేనే విభజించాలని సిఫారసు చేస్తున్నాం.
6. **తెలంగాణకు రాజ్యాంగబద్ధ రక్షణలు కల్పిస్తూ రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచడం :** తెలంగాణ ప్రాంత సామాజిక – ఆర్థిక అభివృద్ధికి, రాజకీయ సాధికారతకూ, నిర్దిష్టమైన రాజ్యాంగబద్ధ చర్యలు తీసుకుంటూ రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచడం ఒక మార్గం. రాష్ట్రాన్ని ముక్కలు చేయడం వల్ల ప్రస్తుత సమస్యలు సుస్థిర పరిష్కారాలు రావు.

**14. 2010, జూలై 31న పీసీసీ అధ్యక్షుడు డీ శ్రీనివాస్ ఓడిపోతే తెలంగాణ కోసం ఆత్మబలిదానం చేసుకుంటానని మొక్కుకున్న విద్యార్థి ఎవరు?**
ఎ) ఇషాన్ రెడ్డి బి) సురేష్ రెడ్డి
సి) కిషన్ రెడ్డి డి) కోమటి రెడ్డి

**జవాబు : ఎ**
**వివరణ :**
- 2010, మే 17న హైదరాబాద్‌లోని లేక్ వ్యూ గెస్ట్ హౌస్‌లో శ్రీకృష్ణ కమిటీని ప్రొ. జయశంకర్, బి.వినోద్ కుమార్ కలిశారు.
- 2010, మే 28న వైఎస్ జగన్ మానుకోట పర్యటన అడ్డుకున్న తెలంగాణ ఐకాస, నిరసనకారులపై కొండా మురళి కాల్పులు జరిపాడు.
- 2010, జూలై 30న అసెంబ్లీ ఉపఎన్నికల ఫలితాలు వచ్చాయి. తెలంగాణ కోసం రాజీనామా చేసిన 12 మంది శాసనసభ్యులు మళ్లీ ఎన్నికయ్యారు. నిజామాబాద్‌లో పీసీసీ అధ్యక్షుడు డీ శ్రీనివాస్ ఘోర పరాజయం పొందాడు.
- 2010, జూలై 31న పీసీసీ అధ్యక్షుడు డీ శ్రీనివాస్ ఓడిపోతే తెలంగాణ కోసం ఆత్మబలిదానం చేసుకుంటానని మొక్కుకున్న విద్యార్థి ఇషాన్ రెడ్డి ఉస్మానియా క్యాంపస్‌లో బలిదానం చేసుకున్నాడు.
- 2010, అక్టోబర్ 2న గన్‌పార్క్ అమరవీరుల స్థూపం వద్ద వేనేపల్లి పాండురంగారావు రచించిన కావడి కుండలు అనే పేరుతో సీమాంధ్ర కవుల తెలంగాణం ఉపశీర్షికతో పుస్తకావిష్కరణ జరిగింది. ఈ పుస్తకం తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షకు మద్దతుగా సీమాంధ్ర కవులు రాసిన తెలంగాణ సంఘీభావ కవిత్వంతో కూడుకున్నది.

**15. తెలంగాణ రాజకీయ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన ముఖ్యమైన కార్యక్రమాలు జతపరచండి.**

| | |
|---|---|
| ఎ. రాస్తారోకోలు | 1. 2011, మార్చి 1 |
| బి. వంటావార్పు | 2. 2011, జూన్ 19 |
| సి. పల్లెపల్లె పట్టాలపైకి | 3. 2011, జనవరి 17 |
| డి. మిలియన్ మార్చ్ | 4. 2011, మార్చి 10 |

ఎ) ఎ–1, బి–2, సి–3, డి–4
బి) ఎ–4, బి–2, సి–3, డి–1
సి) ఎ–1, బి–4, సి–3, డి–2
డి) ఎ–3, బి–2, సి–1, డి–4

**జవాబు : డి**
**వివరణ :**
- రాస్తారోకోలు – 2011, జనవరి 17
- వంటావార్పు – 2011, జూన్ 19
- పల్లెపల్లె పట్టాలపైకి – 2011, మార్చి 1
- మిలియన్ మార్చ్ – 2011, మార్చి 10

**16. తెలంగాణ రాజకీయ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన ముఖ్యమైన కార్యక్రమాలు జతపరచండి.**

| | |
|---|---|
| ఎ. సడక్ బంద్ | 1. 2013, మార్చి 21 |
| బి. సంసద్ యాత్ర | 2. 2013, ఏప్రిల్ 29, 30 |
| సి. చలో అసెంబ్లీ | 3. 2013, జూన్ 14 |
| డి. సకలజనుల భేరి | 4. 2013, సెప్టెంబర్ 29 |

ఎ) ఎ–1, బి–2, సి–3, డి–4
బి) ఎ–4, బి–2, సి–3, డి–1
సి) ఎ–1, బి–4, సి–3, డి–3
డి) ఎ–3, బి–2, సి–1, డి–4

**జవాబు : ఎ**
**వివరణ :** సడక్ బంద్ – 2013, మార్చి 21
సంసద్ యాత్ర – 2013, ఏప్రిల్ 29, 30
చలో అసెంబ్లీ – 2013, జూన్ 14
సకలజనుల భేరి – 2013, సెప్టెంబర్ 29

**దొమ్మటి తిరుపతి**
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్



### విద్య, ఉద్యోగ సమాచారం

**కెనరా బ్యాంక్‌లో...**
కెనరా బ్యాంక్‌లో గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- మొత్తం ఖాళీలు: 3000
- పోస్టులు: గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: అక్టోబర్ 4
- వెబ్‌సైట్: www.canarabank.com

**బెల్ లో...**
భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్)లో తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- మొత్తం ఖాళీలు: 8
- పోస్టులు: ప్రాజెక్ట్ ఇంజినీర్
- అర్హతలు: బీఈ/బీటెక్ (ఎలక్ట్రానిక్స్)తోపాటు కనీసం రెండేండ్లు అనుభవం ఉండాలి.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- వెబ్‌సైట్: www.bel-india.in

**సీటెట్ -2024**
సెంట్రల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సీటెట్)-2024 నోటిఫికేషన్‌ను సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్‌ఈ) విడుదల చేసింది.
- సెంట్రల్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సీటెట్) డిసెంబర్ -2024
- అర్హతలు: 12వ తరగతి/డిగ్రీతోపాటు డీఈఎల్‌ఈడీ/డీఈడీ (స్పెషల్ ఎడ్యుకేషన్), బీఈడీ, బీఈడీ (స్పెషల్ ఎడ్యుకేషన్), బీఈఎల్‌ఈడీ/బీఎస్సీడీ లేదా బీఏఈడీ లేదా తత్సమాన కోర్సు ఉత్తీర్ణత.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: అక్టోబర్ 16
- వెబ్‌సైట్: http://https//ctet.nic.in

**ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్**
పోటీ పరీక్షల ప్రత్యేకం
- గ్రూప్స్ : ఎకానమీ, కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# హైకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను నిర్ణయించేదెవరు?



గ్రూప్స్ ప్రత్యేకం
పాలిటీ బిట్స్

## సెప్టెంబర్ 16 తరువాయి..

**536. అసోంలోని గిరిజన ప్రాంతంలో పార్లమెంటు రూపొందించే ఏదైనా చట్టం అమలుకాకుండా ప్రకటించే అధికారం గవర్నర్‌కు ఉంది. మేఘాలయ, త్రిపుర, మిజోరం విషయంలో అధికారం ఎవరిది?**
1. ఆ ప్రాంతపు కలెక్టర్ 2. రాష్ట్రపతి
3. ఆ రాష్ట్ర శాసనసభ
4. ఆ జిల్లా ప్రగతి మండలి

**537. కింది వాటిలో కేంద్ర జాబితాలో లేని అంశం ఏది?**
1. బ్యాంకింగ్ 2. ఇన్సూరెన్స్
3. ఆడిట్ 4. జనాభా నియంత్రణ

**538.42వ సవరణ ద్వారా రాష్ట్ర జాబితా నుంచి ఉమ్మడి జాబితాలోకి మార్చిన అంశాలేవి?**
ఎ. విద్య బి. అడవులు
సి. కొలతలు–తూనికలు
డి. వన్యప్రాణుల రక్షణ
ఇ. సుప్రీంకోర్టు–హైకోర్టు తప్ప న్యాయపాలన
1. ఎ, బి, సి, డి 2. బి, సి, డి, ఇ
3. ఎ, సి, డి, ఇ 4. పైవన్నీ

**539. నిబంధన 248లో పేర్కొన్న అవశిష్టాంశాలపై చట్టం చేసే అధికారం ఎవరిది?**
1. పార్లమెంటు 2. శాసనసభ
3. పై రెండు 4. రాష్ట్రపతి

**540. మూడు జాబితాల విధానం ఏ రాజ్యాంగం నుంచి గ్రహించారు?**
1. కెనడా రాజ్యాంగం
2. అమెరికా రాజ్యాంగం
3. ఆస్ట్రేలియా రాజ్యాంగం
4. 1935 భారత ప్రభుత్వం చట్టం

**541. 1935 భారత ప్రభుత్వ చట్టంలో అవశిష్టాధికారాలు ఎవరికి ఇవ్వబడ్డాయి?**
1. కేంద్ర శాసనసభకు
2. రాష్ట్ర శాసనసభకు
3. గవర్నర్ జనరల్‌కు
4. దీనిలో అవశిష్టాంశాల ప్రతిపాదన లేదు

**542. ఏ నిబంధన ప్రకారం, పార్లమెంటు రాష్ట్ర జాబితాపై చట్టం చేయలేదు?**
1. 249, 250 2. 252, 253
3. 356, 1(బి) 4. పైవన్నీ

**543. కింది వివరణలను పరిశీలించండి.**
ఎ. న్యాయమూర్తుల విచారణ బిల్లు 2006 ప్రకారం ఒక న్యాయమండలి ఏర్పడాలి. భారత ప్రధాన న్యాయమూర్తితో సహా సుప్రీంకోర్టు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులపై ఇతర న్యాయమూర్తులపై వచ్చిన ఫిర్యాదులను ఈ మండలి స్వీకరిస్తుంది
బి. గృహహింస నుంచి మహిళా రక్షణ చట్టం–2005 ప్రకారం ఒక మహిళ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్‌క్లాస్ ముందు పిటిషన్‌ను దాఖలు చేయవచ్చు
పై వివరణలో ఏది సరైనది?
1. ఎ 2. బి
3. ఎ, బి 4. ఎ, బి కాదు

**544. కోలీజియం పద్ధతి ద్వారా సుప్రీంకోర్టు, హైకోర్టుల న్యాయమూర్తులను నియమించే ప్రక్రియలో వాడే ఎంవోపీ అంటే?**
1. మెమోరాండం ఆఫ్ ప్రిన్సిపల్స్
2. మెమోరాండం ఆఫ్ ప్రెసిడెంట్స్
3. మెమోరాండం ఆఫ్ ప్రొసీజర్
4. మెమోరాండం ఆఫ్ ప్రాసెస్

**545. ఒక వివాదంలో అన్ని రకాల న్యాయ ప్రక్రియలు ముగిసిన తరువాత రెండో సమీక్ష తరహాలో సుప్రీంకోర్టు ద్వారా ఆవిష్కరించిన ప్రక్రియ పేరు?**
1. స్పెషల్ లీవ్ పిటిషన్
2. క్యూరేటివ్ పిటిషన్
3. అసాధారణ పిటిషన్
4. జస్టిస్ పిటిషన్

**546. సుప్రీంకోర్టు ఇటీవల ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ 377 రాజ్యాంగ బద్ధతను పునర్‌సమీక్ష చేసేందుకు దాన్ని ఐదుగురు జడ్జిల రాజ్యాంగ ధర్మాసనానికి పంపడానికి నిర్ణయించింది. ఇది ఏ అంశానికి సంబంధించింది?**
1. లెస్బియన్, గే, బైసెక్సువల్, ట్రాన్స్‌జెండర్ అంశాలు
2. భద్రాచలం మండలంలోని కొన్ని ప్రాంతాలను తరలించే విభజన అంశాలు
3. వైట్‌కాలర్ నేరాలకు సంబంధించిన అంశాలు
4. జయలలిత, తమిళనాడు ముఖ్యమంత్రి కేసు

**547. బాంబే హైకోర్టు ఏ మతపరమైన సంస్థలోకి మహిళలకు ప్రవేశ హక్కు కల్పించింది?**
1. హాజీ అలీ దర్గా
2. శని సింగనాపూర్ దేవాలయం
3. శబరిమల దేవాలయం
4. త్రయంబకేశ్వర్ దేవాలయం

**548. కింది వాటిలో ఏ వర్గాన్ని కేంద్రం వెనుకబడిన తరగతుల (ఓబీసీ) జాబితాలో చేర్చడాన్ని సుప్రీంకోర్టు కొట్టివేసింది?**
1. ట్రాన్స్‌జెండర్లు 2. జాట్లు
3. ముస్లింలు
4. ఆర్థికంగా వెనుకబడిన వ్యక్తులు

**549. సుప్రీంకోర్టు జడ్జిని ఏ ఆధారాలపై తొలగించవచ్చు?**
1. సరికాని తీర్పు
2. ప్రజా సంబంధ విషయాలకు మద్దతు
3. నిరూపితమైన దుష్ప్రవర్తన లేక అసమర్థత
4. రాష్ట్రపతి అభీష్టం మేరకు

**550. భారత ప్రభుత్వం, ఒకటి లేదా అంతకు మించిన సంఖ్యలో ఉన్న రాష్ట్రాల మధ్య వివాదాలను సుప్రీంకోర్టు ఏ పరిధి ద్వారా పరిష్కరిస్తుంది?**
1. అసలైన పరిధి
2. సలహాపరమైన పరిధి
3. అప్పీళ్లు వినే పరిధి
4. నామమాత్రపు పరిధి

**551. సుప్రీంకోర్టులో న్యాయమూర్తిగా నియమించడానికి అవసరం లేని అర్హత?**
1. ఒకటి లేదా అంతకుమించి హైకోర్టుల్లో కనీసం 5 సంవత్సరాలు న్యాయమూర్తిగా పనిచేసిన అనుభవం
2. సుప్రీంకోర్టులో కనీసం 10 సంవత్సరాలు న్యాయవాదిగా పని చేసిన అనుభవం
3. రాష్ట్రపతి దృష్టిలో ఒక న్యాయకోవిధుడిగా భావించబడటం
4. 45 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉండటం

**552. సుప్రీంకోర్టు, హైకోర్టులకు సంబంధించి కింది వాటిలో ఏ స్టేట్‌మెంట్ సరైనది?**
ఎ. హైకోర్టులకు ప్రాథమిక హక్కులను పరీక్షించే అధికార పరిధి లేదు
బి. అన్ని రకాల అంతర్రాష్ట్ర వివాదాల పరిష్కారానికి సుప్రీంకోర్టు ఒక న్యాయ నిర్ణేతగా వ్యవహరిస్తుంది
సి. ఆర్టికల్ 226 ప్రకారం సుప్రీంకోర్టు అధికార పరిధి ఆర్టికల్ 32 ప్రకారం సుప్రీంకోర్టు పరిధి కంటే విశాలమైంది
డి. ఆర్టికల్ 32 ప్రకారం సుప్రీంకోర్టు అధికార పరిధి ఆర్టికల్ 226 ప్రకారం హైకోర్టు పరిధి కంటే విశాలమైంది
1. ఎ, బి 2. బి, సి
3. సి 4. డి

**553. సుప్రీంకోర్టు ఏ వ్యాజ్యంలో రాష్ట్రపతి ఆర్డర్‌చే రద్దు చేయబడిన రాష్ట్ర అసెంబ్లీని పునరుద్ధరించవచ్చని ధ్రువీకరించింది?**
1. ఎస్.ఆర్.బొమ్మై వర్సెస్ భారత ప్రభుత్వం
2. రాజస్థాన్ రాష్ట్రం వర్సెస్ భారత ప్రభుత్వం
3. ఎ.డి.ఎం జబల్‌పూర్ వర్సెస్ శుక్లా ఎస్.ఎస్
4. రాధాకృష్ణ అగర్వాల్ వర్సెస్ బీహార్ రాష్ట్రం

**554. భారత రాజ్యాంగం దాన్ని అమలుపరచడానికి బాధ్యతను దేనికి ప్రతిపాదించింది?**
1. అన్ని న్యాయస్థానాలకు 2. రాష్ట్రపతికి
3. పార్లమెంట్‌కు 4. సుప్రీంకోర్టుకు

**555. సుప్రీంకోర్టు ప్రారంభ అధికార పరిధి దేనికి సంబంధించింది?**
1. యూనియన్, ఇతర రాష్ట్రాల మధ్య లేదా వివిధ రాష్ట్రాల మధ్య విభేదాలను పరిష్కరించడం
2. అప్పీలు చేసుకోవడానికి స్పెషల్ లీవ్ పిటిషన్ మంజూరు చేసే అధికారాలు
3. పౌరుల ప్రాథమిక హక్కులకు సంబంధించి విషయాలు
4. రాజ్యాంగానికి సంబంధించి అన్ని కేసుల విచారణ

**556. హైకోర్టుల న్యాయమూర్తులను నియమించేవారు?**
1. గవర్నర్లు 2.ముఖ్యమంత్రులు
3. రాష్ట్రపతి 4. ప్రధానమంత్రి

**557. భారత రాజ్యాంగంపై చివరి వ్యాఖ్య చేసే అధికారం?**
1. రాష్ట్రపతి 2. లోక్‌సభ స్పీకర్
3. పార్లమెంట్ 4. సుప్రీంకోర్టు

**558. జిల్లా మెజిస్ట్రేట్ ఎవరికి జవాబుదారి?**
1. భారత ప్రభుత్వం 2. రాష్ట్ర ప్రభుత్వం
3. జిల్లా పరిషత్ 4. ఏదీకాదు

**559. కొలీజియమ్ పద్ధతిలో అత్యున్నత న్యాయ స్థానపు న్యాయమూర్తుల నియామకానికి మంజూరు దేని నుంచి పొందడమైంది?**
1. రాజ్యాంగం
2. ప్రభుత్వపు అంగీకారం
3. అత్యున్నత న్యాయ స్థానపు నిర్ణయాలు
4. రాష్ట్రపతి

**560. న్యాయ సమీక్షలను అత్యున్నత న్యాయ స్థానం రాజ్యాంగంలో ఏ ఆర్టికల్ ద్వారా చేస్తుంది?**
1. ఆర్టికల్ 131 2. ఆర్టికల్ 132
3. ఆర్టికల్ 32 4. ఆర్టికల్ 134

**561. కోర్టుల ఆధిపత్యం దేనిలో స్పష్టంగా కనబడుతుంది?**
1. అర్థ సమాఖ్య 2. కాన్ఫెడరేషన్
3. సమాఖ్య విధానం
4. ప్రభుత్వ పెట్టుబడిదారీ విధానం

**562. సుప్రీంకోర్టులో ఏ అధికరణ కింద రిట్ వేయాలి?**
1. 228 అధికరణ 2. 36 అధికరణ
3. 32 అధికరణ 4. 226 అధికరణ

**563. ప్రతి జిల్లాలో మానవ హక్కుల కోర్టుగా పరిగణింపబడేది?**
1. సెషన్స్ కోర్టు 2. కలెక్టరేట్
3. పంచాయతీ 4. గ్రామసభ

**564. సుప్రీంకోర్టు జడ్జీలు పదవీ కాలం కంటే ముందే విరమణ చేయాలంటే వారి రాజీనామా పత్రాలను ఎవరికి పంపాలి?**
1. రాష్ట్రపతి
2. భారత ప్రధాన న్యాయమూర్తి
3. ప్రధానమంత్రి
4. న్యాయశాఖ మంత్రి

**565. రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి తగాదాలను నిర్ణయించేది?**
1. సుప్రీంకోర్టు 2. పార్లమెంట్
3. ఎలక్షన్ కమిషన్ 4. పైవేవీకాదు

**566. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమించడానికి కావాల్సిన అర్హత?**
1. హైకోర్టులో 5 సంవత్సరాలు న్యాయమూర్తిగా లేదా హైకోర్టులో 10 సంవత్సరాలుగా న్యాయవాదిగా పనిచేసి ఉండాలి
2. హైకోర్టులో 5 సంవత్సరాలు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి
3. సుప్రీంకోర్టులో 10 సంవత్సరాలు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి
4. న్యాయశాస్త్రంలో పీహెచ్‌డీ పట్టా కలిగి ఉండాలి

**567. హైకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను నిర్ణయించేవారు?**
1. రాష్ట్ర ప్రభుత్వం 2. రాష్ట్రపతి
3. ఆ రాష్ట్ర గవర్నర్ 4. పార్లమెంట్

**568. కింది వివరణలు పరిశీలించండి.**
ఎ. రాజ్యాంగం కల్పించిన తన పరిధి పరిమితమైంది. దాని కారణంగా పార్లమెంట్ సుప్రీంకోర్టు పరిధిని విస్తృత పరచలేదు
బి. సుప్రీంకోర్టు , హైకోర్టులోని అధికారులు, సేవకులు సంబంధిత ప్రధాన న్యాయమూర్తిచే నియమింపబడతారు
పై వివరణల్లో ఏదీ/ఏవి సరైనవి?
1. ఎ 2. బి
3. ఎ, బి 4. ఎ, బి కాదు

**569. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఏ వయస్సు వరకు పదవిలో ఉండవచ్చు?**
1. 65 2. 62
3. 60 4. 58

**570. హైకోర్టు న్యాయాధిపతులు స్వతంత్రత కాపాడటానికి వారి జీతాల కేటాయింపు?**
1. రాష్ట్ర రెవెన్యూ నుంచి
2. కన్సోలిడేటెడ్ ఫండ్ నుంచి
3. తగాదాలపై లభించే రెవెన్యూ నుంచి
4. రాష్ట్రాలకు అందించే గ్రాంట్‌ల నుంచి

**571. సుప్రీంకోర్టు సలహా అధికార పరిధికి సంబంధించి కింది వాటిలో ఏ వివరణ సరైనది?**
ఎ. రాష్ట్రపతి ద్వారా సంప్రదించబడిన ఏ అంశమైనా సుప్రీంకోర్టు తన అభిప్రాయాన్ని వెలిబుచ్చే కట్టుబాటు ఉంది
బి. సుప్రీంకోర్టు సలహా అధికార పరిధికి సంప్రదించిన ప్రతి అంశాన్ని పూర్ణ ధర్మాసనం ద్వారా స్వీకరిస్తుంది
సి. సుప్రీంకోర్టు సలహా అధికార పరిధికి లోబడి వెలిబుచ్చిన అభిప్రాయానికి ప్రభుత్వం కట్టుబడి ఉండాల్సిన అవసరం ఉండదు
డి. ఏకకాలంలో ఒకటికి మించి అంశాలను సుప్రీంకోర్టు సలహా అధికార పరిధి కింద అభిప్రాయం కోసం ప్రతిపాదించకూడదు
సరైన సమాధానం ఎంచుకోండి?
1. ఎ, బి 2. ఎ, సి
3. బి, సి 4. బి, డి

**572. కేంద్ర, రాష్ట్రాల మధ్య ఏర్పడే వివాదాలను పరిష్కరించే సుప్రీంకోర్టు అధికార పరిధి దేని కిందికి వస్తుంది?**
1. సలహా అధికార పరిధి
2. అప్పీలేట్ అధికార పరిధి
3. ప్రారంభ అధికార పరిధి
4. రాజ్యాంగ అధికార పరిధి

**573. జాతీయ మానవ హక్కుల కమిషన్ చట్టం–1993 ప్రకారం ఎవరు చైర్మన్‌గా ఉండగలరు?**
1. సుప్రీంకోర్టులో పనిచేస్తున్న ఎవరైనా న్యాయమూర్తి
2. హైకోర్టులో పనిచేస్తున్న ఎవరైనా న్యాయమూర్తి
3. పదవీ విరమణ చేసిన భారత ప్రధాన న్యాయమూర్తి మాత్రమే
4. పదవీ విరమణ చేసిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మాత్రమే

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 536. 2 | 537. 4 | 538. 4 | 539. 1 |
| 540. 4 | 541. 3 | 542. 4 | 543. 2 |
| 544. 3 | 545. 2 | 546. 1 | 547. 1 |
| 548. 2 | 549. 3 | 550. 1 | 551. 4 |
| 552. 2 | 553. 1 | 554. 4 | 555. 1 |
| 556. 3 | 557. 4 | 558. 4 | 559. 3 |
| 560. 3 | 561. 3 | 562. 3 | 563. 1 |
| 564. 1 | 565. 1 | 566. 1 | 567. 2 |
| 568. 2 | 569. 1 | 570. 2 | 571. 2 |
| 572. 3 | 573. 3 | | |

విన్నర్స్ పబ్లికేషన్స్ సౌజన్యంతో..